21	6-20	6-27
28	6-14	6-28
5	6-8	6-30

పండుగలు:- 8. శ్రీ యాదాద్రి లక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహోత్సవారంభం, 14. నడిగడ్డపాలెంలో శ్రీకోదండరామ లక్ష్మీనారాయణ ఆలయములో బ్రహ్మోత్సవ ఆరంభం 15. మీన సంక్రమణము ఉ 7-44, శ్రీ యాదాద్రి లక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణోత్సవము 17. సర్వేషామేకాదశి 18. ఉత్తరాభాద్రకార్తి దక్షిణాది కామదహనం 19. ఉత్తరాది కామదహనం 20. హోళికోత్సవః 21. నడిగడ్డపాలెంలో శ్రీకోదండరామ లక్ష్మీనారాయణ బ్రహ్మోత్సవ అవబృద స్నానం అవమతిథిః వసంతోత్సవః శ్రీరంగనాచ్చియార్ తిరు 22. తిరువరంగత్తముదనార్‌తిరు 25. మేళ్ళచెర్వు మహా సిమెంట్ శ్రీవారి బ్రహోత్సవారంభం 28. మేళ్ళ చెర్వు మహా సిమెంట్ శ్రీ వారి కళ్యాణోత్సవము 30. మేళ్ళ చెర్వు మహా సిమెంట్ శ్రీ వారి చక్రస్నానం 31. రేవతికార్తి స్మార్తానామేకాదశి 1. వైష్ణవానాం ఏకాదశి 3. మాసశివరాత్రిః 4. పిండపితృయజ్ఞము 5. అమావాస్య 6. శ్రీ వికారి నామ సం॥ర ఉగాది.

SUN ఆది రా.కా.సా.4-30 మొ 6-0 దు.సా.4-24 మొ 5-12	MON సోమ రా.కా.ఉ.7-30 మొ 9-0 దు.ప.12-24 మొ1-12వ పు.దు.ప.2-48 మొ 3-36	TUE మంగళ రా.కా.ప.3-0మొ4-30వ దు.ఉ.8-24మొ9-12వ పు.దు.రా.10-48మొ11-36వ	WED బుధ రా.కా.ప.12-0 మొ 1-30వ దు.ఉ.11-36 మొ 12-24వ	THU గురు రా.కా.ప.1-30 మొ 3-00వ దు.ఉ.10-0 మొ10-48వ పు.దు.ప.2-48 మొ 3-36	FRI శుక్ర రా.కా.ఉ.10-30 మొ 12-0వ దు.ఉ.8-24 మొ 9-12వ పు.దు.ప.12-24 మొ1-12వ	SAT శని రా.కా.ఉ.9-00 మొ10-30వ దు.ఉ.6-0 మొ 6-48వ పు.దు.ఉ.6-48 మొ7-36
				7 ఫాల్గుణ శు॥ పాడ్యమి రా10-8 పూర్వాభాద్ర రా 7-38 వ.రా.తె 6-4 మొ	**8** విదియ రా 11-40 ఉత్తరాభాద్ర రా 9-42 శే.వ.ఉ 7-48 కు	**9** తదియ రా 12-47 రేవతి రా 11-25 వ.ఉ 10-33 మొ 12-15
10 చవితి రా 1-24 అశ్విని రా 12-38 వ.రా 8-26 మొ 10-7	**11** పంచమి రా 1-25 భరణి రా 1-17 వ.ఉ 10-29 మొ 12-7	**12** షష్ఠి రా 1-2 కృత్తిక రా 1-30 వ.ప 1-23 మొ 3-0	**13** సప్తమి రా 12-4 రోహిణి రా 1-16 వ.సా 5-21 మొ 6-56	**14** అష్టమి రా 10-46 మృగశిర రా 12-34 వ.ఉ 6-42 మొ 8-15	**15** నవమి రా 9-1 ఆర్ద్ర రా 11-32 వ.ఉ 8-36 మొ 10-8	**16** దశమి రా 7-1 పునర్వసు రా 10-9 వ.ఉ 10-50 మొ 12-21 పున వ.రా.తె 5-40 మొ
★ **17** ఏకాదశి సా 4-49 పుష్యమి రా 8-41 శే.వ.ఉ 7-10 కు	**18** ద్వాదశి ప 2-28 ఆశ్లేష రా 7-3 వ.ఉ 8-36 మొ 10-6 పున వ.రా.తె 6-12 మొ	**19** త్రయోదశి ప 12-3 మఖ సా 5-21 శే.వ.ఉ 7-41 కు పున వ.రా 12-48 మొ 2-17	**20** చతుర్దశి ఉ 9-39 పుబ్బ ప 3-43 వ.రా 10-28 మొ 11-58	○ **21** పూర్ణిమ ఉ 7-23 బ॥ పాడ్యమి రా.తె 5-13 ఉత్తర ప 2-12 వ.రా 10-9 మొ 11-40	**22** విదియ రా 3-22 హస్త ప 12-54 వ.రా 8-34 మొ 10-6	**23** తదియ రా 1-49 చిత్త ఉ 11-53 వ.సా 5-20 మొ 6-53
24 చవితి రా 12-44 స్వాతి ఉ 11-12 వ.సా 4-43 మొ 6-18	**25** పంచమి రా 12-3 విశాఖ ఉ 10-55 వ.ప 2-57 మొ 4-34	**26** షష్ఠి రా 11-51 అనూరాధ ఉ 11-6 వ.సా 4-52 మొ 6-30	**27** సప్తమి రా 12-8 జ్యేష్ఠ ఉ 11-47 వర్జ్యం లేదు	**28** అష్టమి రా 12-57 మూల ప 12-59 వ.ఉ11-18 మొ12-59 పున వ.రా11-15మొ12-57	**29** నవమి రా 2-18 పూర్వాషాఢ ప 2-39 వ.రా 11-30 మొ 1-4	**30** దశమి రా 3-55 ఉత్తరాషాఢ సా 4-42 వ.రా 9-6 మొ 10-52
31 ఏకాదశి రా.తె 5-57 శ్రవణం రా 7-6 వ.రా 11-32 మొ 1-18	★ **1** ద్వాదశి పూర్తి ధనిష్ఠ రా 9-42 వ.రా.తె 5-41 మొ	**2** ద్వాదశి ఉ 8-6 శతభిషం రా 12-19 శే.వ.ఉ 7-27కు	**3** త్రయోదశి ఉ 10-8 పూర్వాభాద్ర రా 2-47 వ.ఉ 7-22 మొ 9-8	**4** చతుర్దశి ఉ 11-55 ఉత్తరాభాద్ర రా.తె 5-1 వ.ప 1-16 మొ 3-1	● **5** అమావాస్య ప 1-26 రేవతి పూర్తి వ.సా 5-54 మొ 7-37	**6** శ్రీ వికారి నామ సం॥ర చైత్ర శు॥ పాడ్యమి ప 2-27 రేవతి ఉ 6-39 వ.రా.తె 3-45 మొ 5-26

శ్రీ లక్ష్మీ హయగ్రీవాయనమః
శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణే నమః
శ్రీ గురుభ్యోనమః

శ్లో॥ లక్ష్మీనాథ సమారంభాం నాథయామున మధ్యమామ్ । అస్మదాచార్య పర్యంతాం వందేగురు పరంపరామ్ ॥
శ్లో॥ వన్దే పద్మావతీం దేవీం మహిషీం వేంకటేశితుః కృపాయాఽస్మాన్ సముద్ధర్తుం కృతావతరణాంభువి॥

శ్రీ "విళమ్బి" నామ సం॥ర ఫలితాంశములు

ఈ సంవత్సరము చైత్ర వైశాఖములయందు ఎండలు హెచ్చుగాను అక్కడక్కడ శిలాసహిత వృష్టియు భూకంపాద్యుపద్రవములు భయోత్పాతములు అగ్ని ప్రమాదములు రోగపీడలు ధాన్యాదుల ధరలు సరసము అధిక నిజజ్యేష్ఠాది ఆషాఢమాసత్రయములందు గ్రీష్మాధిక్యతయు ఉరుములు మెఱపులుతో గూడిన సస్యానుకూల వృష్టియు శ్రావణ భాద్రపదములయందు అత్యధిక వర్షములు కల్గి నదీ నదములు చక్కగా ప్రవహించును పంటలకు ధరలు పెరుగును. ఆశ్వయుజ కార్తీక మాసములందు కొన్ని ప్రాంతములందు అతివృష్టియు మరికొన్ని ప్రాంతములలో అనావృష్టియు మిక్కుటమగు వర్షములు మార్గశీర్షాది మాస చతుష్టయమందు నిత్యావసర వస్తువులు ఆహారపదార్థములన్నింటికి ధరలు పెరుగును.

రాజు రవి మంత్రీ శని సేనార్ఘ మేఘాధిపులు శుక్రుడై సస్యాధి పతికుజుడు ధాన్యాధిపతి రవి రసాధిపతి గురుడు నీరసాధిపతి చంద్రుడయినందున ప్రపంచ పరిస్థితులు విషమముగానుండును. వివిధోపద్రవయుతములు మూషకాదులచే పీడలధికము. చోరులధికము అల్ప వృష్టియు సస్యములు తక్కువగా ఫలించును ప్రజలు ఉదర పోషణార్థము దేశదేశములు సంచరించుదురు ప్రజాక్షోభయు దుర్భిక్షము ధాన్యాదుల ధరలు వడిదుడుకులుగానుండును. ప్రజాక్షయము రాజులు పరస్పరము కలహించుకొందురు పశ్చిమ దేశములందు సుభిక్షము. రాజులు ప్రజలను పీడించుదురు. తూర్పు దేశములందు ఆహార కొరత ధరలధికము దక్షిణ దేశమున రాజకీయ వడిదుడుకులధికము ప్రజా కల్లోలములు యుద్ధభీతి సమస్త వస్తువులకు ధరలధికము తెలంగాణ ఆంధ్ర ఉత్తరాదిలో వర్షములు కురిసి ఉభయ గోదావరి, కృష్ణ, నాగావళి, తుంగభద్ర నదులు సామాన్యముగా ప్రవహించును. బొంబాయి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బెంగాళ్ నీటితో నిండి పశువులు పంటలు కొట్టుకోనిపోవును. కుండపోత వర్షములు కురిసి అన్ని ప్రాంతాలలో నదులు గంగా, యమునా నదులు అత్యధికముగా ప్రవహించును. కేంద్రరాష్ట్ర ప్రభుత్వముల మధ్య సహకారము నామమాత్రముగానుండును. రాజకీయ పరివర్తనము రాజకీయ కల్లోలములు చోరులు, దుర్మార్గుల చేత ప్రజలు పీడింపబడుదురు. స్త్రీ పురుషులు కామాసక్తులై మదించి యుందురు. గోవులు వ్యాధులు లేక పాలనిచ్చును. ఎఱ్ఱని ధాన్యములు ఎఱ్ఱని భూములు మెట్ట భూములు మెట్ట ధాన్యములు తెల్లని ధాన్యములు, తెల్లని భూములు బాగుగా ఫలించును. గోధుమలు, ధాన్యము, పసుపు, మిర్చి, మిరియాలు, కందులు, వేరుశనగ, కొబ్బరికాయలు, జీలకర్ర, ఆవాలు, చింతపండు, లవంగాలు, ఉల్లి వెల్లుల్లి, నూనే వస్తువులు, ఉలవలు, బియ్యం, బెల్లం, పంచదార, చెరకు, ఉప్పు, నెయ్యి, ఇంగువ, అవిశెలు, పెసలు, అలచందలు, మినుములు, శనగ, ప్రత్తి, సజ్జలు, కారము, కంద, అల్లము, చేమ, వక్కలు, చర్మములు, పగడము, ముత్యములు, కెంపులు, బంగారం, వెండి , కంచు, రాగి, లోహములు, అలంకార వస్తువులు, ముదుక నూలు వస్త్రములు, పట్టు వస్త్రములు, గుఱ్ఱములు, విద్యుచ్ఛక్తి వస్తువులు, గులాభి, తెల్లని రంగు, రసాయనపుటెరువులు ద్రావకములు, ఇనుము, సిమెంటు, ప్లాస్టిక్, వస్తువులు మామిడి, పనస, అరటి, నారింజాది ఫలములు మొదలగు వస్తువులకు ధరలు పెరుగును. రైళ్ళు, పర్యాటక రంగము, వార్తా పత్రికలు, టీవీలు, రేడియో, క్రీడారంగములు మెరుగుగానుండును. విద్యా వినోద వైజ్ఞానిక నాటక చలన చిత్ర రంగములు వృద్ధినొందును. నావికా, సైనిక, పోలీసు రక్షణ శాఖలు సమర్ధవంతముగా పని చేయును. వర్షములధికము ప్రకృతి విలయతాండవము, మంచుకొండలు విరిగి పడుటయు, అతివాదములు, హఠాన్మరణములు రోడ్డు, రైలు, విమాన, వాహన ప్రమాదములధికము, ప్రాణసంకట వ్యాధులు భూకంపాది వివిధ ఉపద్రవములు తుఫాన్‌లు భీభత్సము ఉగ్రవాదుల భయము ప్రపంచ దేశాలలో యుద్ధమేర్పడును. భీకర యుద్ధమందు కొన్నివేల మంది జవానులు మరణించుదురు. ఆశ్రమములు దేవాలయములందు మ్లేచ్ఛుల ప్రమేయము పెరుగును. ప్రజలు భయోత్పాతముతో సంచరించుదురు. ప్రభుత్వ ఆదాయమునకు లోటు ఉండదు బాగుండును.

ఈ సంవత్సరము వైశాఖ బ॥ చవితి శుక్రవారము తేది 04.05.2018 మొదలు అధిక జ్యేష్ఠ శు॥ పూర్ణిమ మంగళవారము తేది 29.05.2018 వరకు వాస్తుకర్తరీ దోషము. ఈ సంవత్సరము కార్తీక శు॥ షష్ఠి మంగళవారము తేది 13.11.2018 మొదలు మార్గశిర శు॥ విదియ ఆదివారము తేది 09.12.2018 వరకు పశ్చాదస్తమిత గురుమౌఢ్యదోషము. ఈ సంవత్సరము ఆశ్వయుజ శు॥ త్రయోదశి సోమవారము తేది 22.10.2018 మొదలు ఆశ్వయుజ బ॥ సప్తమి బుధవారము తేది 31.10.2018 వరకు పశ్చాదస్తమిత శుక్రమౌఢ్యము దోషము. ఈ సంవత్సరము ఆశ్వయుజ శు॥ తదియ శుక్రవారము తేది 12.10.2018 రోజున ఉదయాది సార్థత్రికోటీ తీర్థరాజ సహిత భీమరథీనదీ పుష్కరారంభము. 2 తూంల వర్షము, 1 తూం గాలి, 9 వీసముల పంట ఫలించి ప్రజలు సుఖవంతముగా ఉండి క్షేమారోగ్య సౌఖ్యం కలవారై శాంతి పౌష్ఠిక యాగములనోనరించి సమస్త సౌఖ్యములను పొందుదురు.

స్వస్తిశ్రీ సర్వేషాం జనానాం సమస్త మంగళానిభవన్తు

అబ్దత్రయ నిరూపణమ్

అథాస్మిన్దేశే లోక వ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యః శేషాచలస్య దక్షిణదేశే సౌరమానాబ్దో గ్రాహ్యః సర్వత్ర ఫల దర్శనార్థం గురూదయాబ్దో గ్రాహ్యః చాంద్రమానేన చైత్ర శుక్ల ప్రతిపత్ భాను వాసరే వత్సరారంభః సౌరమానేన చైత్ర బ॥ త్రయోదశి స్థిరవాసరే వత్సరారంభః చాంద్ర సౌరమానాభ్యాం విళమ్బి నామ సంవత్సరః భార్హస్పత్యమానేన సాధారణనామ సంవత్సరః గురూదయవశాత్ వైశాఖాబ్దః

అస్యసమస్త కళ్యాణ భాజనస్య సకల శ్రౌత, స్మార్త, నిత్య నైమిత్తిక, కామ్య, కర్మానుష్టానోచిత క్రియాతంత్ర, వ్యవహార హేతుర్భూతస్య విళమ్బి నామ సంవత్సర పంచాంగం సూర్య సిద్ధాన్త మార్గేణ మయాలిఖ్యతే వర్తమాన సంవత్సర బ్రహ్మణః పరాఖ్యాయుషోర్ధం గతం, ప్రథమవర్షే, ప్రథమమాసె, ప్రథమ పక్షే, ప్రథమ దివసే వహ్నిత్రయోదశ ఘటికాః ద్విచత్వారింశ ద్విఘటికాః సృష్ట్యాదిగత సౌరాబ్దః 195 కో 58ల 85వే 119, కల్యాది గత సౌరాబ్దః 5119 శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యవతారాబ్దః 2060 శ్రీమద్రామానుజాచార్య వతారాబ్దః 1001 శ్రీమన్మధ్వాచార్యవతారాబ్దః 900 శాలివాహన శక శతాబ్దః 1940 హూణవత్సరాః 2018-2019 హిజ్రి 1439-40 ఫసలి 1426-27 భారత స్వాతంత్ర్యః 70-71.

అబ్దత్రయఫలం

చాంద్ర సౌర మానాభ్యాం విళమ్బి నామ సంవత్సర ఫలమ్ :- ప్రపంచ పరిస్థితులు విషమముగా నుండును. వివిధో పద్రవ యుతము సస్యములు బాగుగా ఫలించవు మూషకాదులచే పీడలధికము రోగములు ప్రబలును అల్పవృష్టి చోరులధికము ప్రజాక్షయము ప్రజలు ఉదర పోషణార్థము దేశదేశములను తిరుగుదురు. దుర్భి క్షములుండును. ధాన్యాదుల ధరలు తగ్గి యుండును. రాజులు పరస్పరము కలహించెదరు ప్రజాక్షోభయు యధిక మగును.

బార్హస్పత్యమానేన సాధారణ నామ సంవత్సర ఫలమ్ :- నానావిధ రోగములచే ప్రజలు పీడింపబడుదురు. మధ్యమ వృష్టి, పంటలు మధ్యమముగా ఫలించును. లోకమున చోరుల భయము అధికమగును. ధాన్యాదుల ధరలు మధ్యమముగా నుండును.

గురూదయ వశాత్ వైశాఖాబ్ద ఫలమ్ :- రాజులు, ప్రజలు పరస్పర విశ్వాసము గల్గి న్యాయ మార్గమున ప్రవర్తించెదరు. భయోత్పాతములు లేక ప్రజలు సుఖించెదరు. ధర్మకార్యములు యజ్ఞ యాగాది క్రతువులు చెయుదురు. సమస్త ధాన్యముల ధరలు సరసముగా నుండును. సస్యములు బాగుగా ఫలించును.

"విళమ్బి" నామ సం॥ర రాజాది నిర్ణయః

రాజాః - రవిః	ధాన్యాధిపః - రవిః	పశుపాలకః - యమః
రాజవాహనం-గజము	అర్ఘాధిపః - శుక్రః	స్థానసంరక్షకః- శ్రీకృష్ణః
మంత్రీః - శనిః	మేఘాధిపః - శుక్రః	2 తూంల వర్షం
సేనాధిపః - శుక్రః	రసాధిప : - గురుః	1 తూం గాలి
సస్యాధిపః- కుజః	నీరసాధిపః - చంద్రః	9 వీసముల పంట

ఉపనాయకులు

వస్త్రాధిపః - గురుః, పురోహితః - కుజః, పరీక్షకః - చంద్రః గ్రామపాలకః -శనిః గణకః - బుధః, అశ్వాధిపః - శనిః, గజాధిపః - కుజః, నరాధిపః - శుక్రః, గ్రామనాయకః - చంద్రః , రత్నాధిపః - శనిః, వృక్షాధిపః - రవిః, సర్వాధిపః - బుధః, మృగాధిపః - శుక్రః, దేవాధిపః - కుజః, దుర్గాధిపః - శుక్రః, ధనాధిపః - చంద్రః, ఫలాధిపః - శుక్రః, దైవజ్ఞః - శుక్రః. అస్మిన్నబ్దే పుష్కర నామకోమేఘః ॥ మేరోరీశాన్యదిగ్భాగే మేఘో తృప్తిః ॥ తత్ఫలం ॥

॥శ్లో॥ మంద వృష్టి మందతోయం మహావాయుః ప్రవర్తతే ।
లక్షణం పుష్క రాభ్రస్య సర్వమూలాని నాశయేత్ ॥

ఈ సం॥రము పుష్కర నామక మేఘము కావున నిరంతరము మేఘములు అల్పజలము గల్గి యుండుట చేత స్వల్ప వృష్టిని కలుగచేయును గాలి ఎక్కువ. కందమూల ఫలాదులకు హాని. అనగా వేరుశనగ పసుపు కంద ఉల్లిపాయలు బంగాళాదుంపలు చేమ, అల్లము, చిలకడదుంపలు పెండలము ముల్లంగి మొదలగు వాటికి కూరలకు ధరలధికమగును.

వర్ష ప్రమాణం

శ్లో॥ షష్టి యోజన విస్తీర్ణం శత యోజన మున్నతం।
ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే ॥

శ్లో॥ నవభాగా స్సముద్రేషు భూధరేషు తథా నవ।
ద్వౌభాగౌ భువి పర్జన్య శ్చైవం వర్షతి చత్రిధా॥

60 యోజనముల వెడల్పు 100 యోజనముల ఎత్తు గల కొలుచు పాత్ర బ్రాహ్మణుని హస్త మందుండుటచే 9 భాగములు సముద్రము నందు 9 భాగములు పర్వతమునందు 2 భాగములు భూమియందు వర్షము కలుగును దుర్భిక్షము. భయోత్పాతములు ప్రజాక్షోభ ఆహార ధాన్యముల కొఱత. పాడిపంటలు క్షయించుట ధాన్యాదుల ధరలు హెచ్చుట సంభవించును.

వర్షధాన్యములు

వర్షం 17 ధాన్యం 7 శీతం 13 తృణం 7 ఊష్ణం 17 మారుతం 13 ప్రజావృ 15 ప్రజాక్ష 15 రాజవి 11 ఉగ్రం 5 పుణ్యం 5 పాపం 5 వ్యాధి 9 ఉపశమ 9 ఆచార 15 అనాచారం 15 జన్మాని 13 మరణాని 13 దేశోప 19 దేశస్వా 17 చోరభయ 9 నాశః 15 అగ్నిభయ 3 నాశః 9 మృగోప 19 మృగక్ష 17 కీటకభ 3 నాశః 13 మూషకభ 15 నాశః 9 సర్పోప 13 నాశః 11 కామః 3 లోభః 7 మోహ 7 మదం 3 మాత్సర్యం 13 సుఖం 3 దుఃఖం 7 భోగం 9 విడంభం 9 మనోవే 7 ద్వేష 3 ప్రతిష్ఠ 15 అప్రతిష్ఠ 9 ధ్యాత 19 మత్తత 11 పు. ఉత్పత్తి 19 స్త్రీ ఉత్ప 9 ధాతు 15 భయం 3 శౌర్యం 7 దుష్టని 11 శిష్టపా 15 సత్యం 19 అసత్యం 5 విశ్వాసం 7 అవిశ్వాసం 9 దయ 11 నిర్దయ 13 న్యాయ 15 అన్యా 17 సస్యవృ 6 పశువృ 4 నాశః7 శుక్ర వృ 7 నాశః7 ద్రుమక్రీట 8 నాశః క్షుధా 3 తృష్ణ 11 నిద్ర 11 ఆలస్యం 5 ఉద్యో 11 శాంతం 13 క్రోధం 11 డంబం 3 మిత్రభే 1 ఇష్ట 13 రసని 7 ఫలని 11 జ్ఞానం 7 అజ్ఞానం 15 కాపట్యం 3 నిష్కాప 13 ధార్మిక 17 అధ్యార్మిక 1 గోమాయు 10 నాశః 7

సస్యకీట 13 నాశః13 శరబవ్న 1 నాశః 1 మశక 1 నాశః7 మత్కృణ 4 నాశః7 వృశ్చిక 10 నాశః10 వ్యాఘ్ర 13 నాశః10 సువర్ణ 12 రజిత 2 త్రామ 8 కాంస్య 2 లోహ 12 అయం 8 త్రపు 10 సీసం 10 రసవ్న 6 పక్షి వృ 1 నాశః5 ధేనువృ 5 నాశః1 మహిష 5 నాశః5 మృగ 1 నాశః 1 ఛాగ 5 నాశః2 అశ్వ 4 నాశః4 గజ 2 నాశః2 ఉష్ట్ర 3 నాశః3 విప్ర 4 నాశః3 క్షత్రియ 1 నాశః4 వైశ్య 4 నాశః1 శూద్ర 5 నాశః3 మ్లేచ్ఛ 4 నాశః4 సంకర 3 నాశః1 నవరత్న 3 నాశః5 మరకత 2 మాణిక్య 3 వజ్ర 4 వైదూర్య 5 గోమేధిక 1 పుష్యరాగ 1 ఇంద్రనీల 1 ప్రవాళ 1 మౌక్తిక 1 ఇతరరత్న 1 వ్రీహి2 శాలి 2 కుళుత్థ 2 తిల 6 మాష 4 ముద్గ 2 సర్షప 12 చణక 14 ఆఢక 14 గోధూమ 12 కోద్రవ 4 ప్రియం 10 యవ 12 శ్యామాక 6 రాజమాష 14 నీవార 16 శింభిధాన్య 12 పనస 19 నారికేళ 4 మాతులుంగ 7 జంబీర 16 ఖర్జూర 10 రంభాఫల 19 ఛూత 7 కపిత్థ 19 తింత్రిణి 25 ధాత్రీఫ 1 అతివృ 5 అనావృ 5 మూషక 15 శలభ 13 శుక 9 స్వచక్ర 3 పరచక్ర 17 స్వప్నం 12 సుషుప్తి 2 జాగ్రత 8 పైశున్య 2 క్రోధం 12 సంగమ 8 జ్ఞానం 10 అజ్ఞానం 10 భుక్తి 6 దాస్యం 0 అండజ 17 స్వేదజ 7 ఉద్భిజ 13 జరాయుజ 7 స్థావర 17 జంగమ 13 విద్యుత్ 7 శిలాపాతం 7 గర్జితం 3 ఉత్సాహం 9.

నవనాయక ఫలాని

రాజు రవి ఫలము :

శ్లో॥ అన్యోన్య వైరం క్షితి పాలకానాం నాత్యంబు ముంచంతి వలాహకాశ్చ।
భూపాద్భయం శస్త్రభయం ప్రజానాం లోకే2గ్ని బాధాబ్ద పతౌపతంగే ॥

తా॥ ప్రభువులకు పరస్పర విరోధము. అల్పవృష్టి. ప్రజలకు ప్రభువు వలన శస్త్రముల వలన భయము అగ్ని బాధలుండును "స్వల్పం పయోగోషు జనేషుపీడా। చోరాగ్ని బాధా నిదనం నృపాణాం" పశువులు అల్ప క్షీరదములు పంటలు తక్కువ ప్రజలకు దుర్మార్గుల వల్లను చోరాగ్ని రోగ బాధలుండును రాజులు మరణించెదరు రాజ్యమును పోగోట్టుకొనెదరు.

రాజ వాహనము (గజము) ఏనుగు ఫలము :

శ్లో॥ గజారూడే వత్సరశ్చ సుభిక్షంచ ప్రజా సుఖం ।
వర్షాకాలే సువృష్టిశ్చ సుఖినః సర్వజంతవః ॥

తా॥ రాజవాహనము ఏనుగై నందున సంవత్సరము సుభిక్ష క్షేమారోగ్యములు ప్రజలు సుఖించెదరు. వర్షాకాలమున సస్యాను కూల వర్షములుండును. సస్యములు బాగుగా ఫలించును. సమస్త ప్రాణికోటియు సుఖ సౌఖ్యముల ననుభవించుదురు.

మంత్రి శని ఫలము :

శ్లో॥ మధ్య వృష్టి ర్మంద సస్యం సర్వే పాపరతానరా ః ।
ప్రజాపీడా భవేన్నిత్యం సూర్య పుత్రేతు మంత్రిణి॥

తా॥ మంత్రి శని అయినందున వర్షములు తక్కువై పంటలు తగ్గును. ప్రజలు దుర్మార్గులచే పీడింపబడుదురు. చోరరోగాగ్ని బాధలు ప్రజలు ధన మాన ప్రాణ హానులు కల్గియుందురు ధాన్యాదుల ధరలు పెరుగును.

సేనాధిపతి శుక్రుని ఫలము :

శ్లో॥ సువృష్టి రత్యంత సమృద్ధ సస్యం సుభిక్ష మర్ఘో బహుళో ధరిత్ర్యాం ।
నరాః స్త్రియా కామరతాః ప్రమత్తాః సైన్యాధిపత్యేఖలు భార్గవస్య ॥

తా॥ సేనాధిపతి శుక్రుడయినందున సువృష్టి,సస్యసమృద్ధి, సుభిక్షము, ధాన్యాదులకు న్యాయమగు ధరలుండును. వస్త్రములు, దూది, నూలు, వ్యాపార వాటాల ధరలు, వెండి, బంగారం, నూనె, ధరలు పెరిగి యుండును స్త్రీ పురుషులు కామాసక్తులై మదించి యుందురు. దుర్మార్గులు స్త్రీలకు ధన మాన ప్రాణ హానిని కలుగ జేయుదురు.

సస్యాధిపతి కుజుని ఫలము :

శ్లో॥ రక్తశాలి ర్మహాశాలి స్తూవరీ చణకాదయ ః।
రక్త భూమిస్సు ఫలితా భౌమే సస్యాధిపతి ॥

తా॥ సస్యాధిపతి కుజుడయినందున ఎర్రని ధాన్యములు ఎర్రని భూములు కందులు, మిర్చి వేరుశనగ పెద్ద ధాన్యములు మెట్ట ధాన్యములు బాగుగా ఫలించును. మాగాణి పంటలు మధ్యమ ఫలదములుండును.

ధాన్యాధిపతి రవి ఫలము :

శ్లో॥ మధ్య వృష్టిః ఫలం స్వల్ప మనర్ఘంచ మహద్భయం।
రక్త సస్యాని జాయంతే సూర్యే ధాన్యాధిపే సతి ॥

తా॥ సూర్యుడు ధాన్యాధిపతియైనందున మధ్య వృష్టియు పంట తక్కువయు. వెలలు తగ్గుటయు మహాభయంబును కలుగును ఎరుపు రంగు పంటలు పూర్ణముగ పండును.

అర్ఘాధిపతి శుక్రుని ఫలము :

శ్లో॥ అర్ఘాధిపో యదా శుక్ర స్సర్వ ధాన్యార్ఘ వృష్టయః।
శ్వేత ధాన్యం సుఫలితం సుభిక్షం స్యాచ్చ భూతలే ॥

తా॥ అర్ఘాధిపతి శుక్రుడయినందున సర్వధాన్యముల ధరలు హెచ్చును వర్షములు అనుకూలముగ నుండును. తెల్లని ధాన్యము బాగుగ ఫలించును. సుభిక్షము కలుగును.

మేఘాధిపతి శుక్రుని ఫలము :

శ్లో॥ అతివృష్టి స్సుభిక్షంచ సస్య వృద్ధి ర్నిరామయా ః ।
క్షీర ప్రదాస్సదా గావ శ్శుక్రే మేఘాధిపే సతి ॥

తా॥ శుక్రుడు మేఘాధిపతియైనందున అతివృష్టి సుభిక్షము సస్యవృద్ధి ప్రజలు ఆరోగ్యవంతులై యుందురు. గోవులు వ్యాధులు లేక పాలనిచ్చును.

రసాధిపతి గురువు ఫలము :

శ్లో॥ సువృష్టి స్సర్వ సస్యానాం ఫలితా వృక్ష జాతయః।
సదారోగ్యం సుభిక్షంచ జీవే యది రసాధిపే ॥

తా॥ రసాధిపతి గురువయినందున సస్యానుకూలమగు వర్షములు కలిగి వృక్షములు ఫలవంతములై దేశక్షేమము ఆరోగ్యము కలుగును.

నీరసాధిపతి చంద్రుని ఫలము:

శ్లో॥ ముక్తా ఫలం రత్న సువర్ణ రౌప్య కాంస్యాది వస్త్రాభరణాని శశ్వత్ ।
వృద్ధిం గతాస్యాసుభవంతి లోకే చంద్రోయదా నీరస నాయకస్స్యాత్॥

తా॥ చంద్రుడు నీరసాధిపతియైనందున ముత్యములు,రత్నములు, బంగారం, వెండి, కంచు మొదలగు లోహములు వస్త్రములు అలంకార వస్తువులు ఉత్పత్తి అధిక మగుటచే ధరలు తగ్గి ప్రజలకు సులభముగా లభించును.

పశుపాలకుడు యముని ఫలము:

శ్లో॥ అనర్ఘ శ్చాల్ప వృష్టిశ్చ స్వల్ప క్షీరం తథా గవాం।
పశుపీడా భవేన్నిత్యం యమేతు పశునాయకే ॥

తా॥ పశుపాలకుడు యముడయినందున ధరలధికము అల్పవృష్టి పాడి పంటలు తక్కువగుట పశువులకు రోగపీడలు పశువుల నష్ట మధిక మగును.

స్థాన సంరక్షకుడు శ్రీకృష్ణుని ఫలము:

శ్లో॥ బహుక్షీర ప్రదాగావ స్సర్వే వ్యాధి వివర్జితాః।
గోష్ఠాగార ప్రాపకే శ్రీ కృష్ణే సస్య వివృద్ధయః ॥

తా॥ శ్రీ కృష్ణుడు స్థాన సంరక్షకుడయినందున గోజాతి చక్కగా పాలనోసంగును. పాడిపంటల సమృద్ధి యుండును. సమస్త ప్రాణికోటియు రోగ వర్జితులై సుఖింతురు. ధరలు సరసముగా నుండును.

ప్రత్యబ్ద యోగ పంచక ఫలము : మేష సంక్రమణ ఫలము

ఈ సంవత్సరము చైత్ర బ॥ త్రయోదశీయుక్త చతుర్దశి స్థిరవారము తేది 14-4-2018 రోజున ఉత్తరాభాద్ర నక్షత్ర ఐంద్రనామ యోగ శకుని కరణము ఉదయము గంటలు 9-51 నిమిషములకు రవి మేషరాశి యందు ప్రవేశించినందున లోకమున అగ్నిభయములు దుర్మార్గులు ప్రబలుదురు. కలహములు ధరలు పెరుగుటయు అల్పవర్షములు సస్య హాని రోగములు ప్రబలుట మరియు పశువులకు హానియు సంభవించును.

ఆర్ద్రాకార్తె ప్రవేశ ఫలము:

ఈ సం॥రము నిజజ్యేష్ఠ శు॥ దశమి శుక్రవారము తేది 22-6-2018 రోజున చిత్తా నక్షత్ర పరిఘనామ యోగ గరజి కరణమునందు రాత్రి గంటలు 7-0 నిమిషములకు ప్రవేశమయినందున వెలలధికము సస్యానుకూల వర్షము శుభము భూమి జలమయమగును చిత్రధాన్యములు ఫలించును ధరలు తగ్గును. సుభిక్షము యుద్ధభయము కలుగును.

జ్యేష్ఠ ప్రతిపద్యుక్త గురువాసర ఫలము:

శ్లో॥ సుభిక్షం క్షేమ మారోగ్యం వృష్టి సస్య వివర్ధనం।
ప్రజారోగ్యం సుభిక్షంచ జ్యేష్ఠాదౌ గురు వాసరే ॥

తా. జనులకు సుభిక్షము గల్గి క్షేమారోగ్యవంతులై యుందురు. వర్షము- సస్యములు వృద్ధి పోందును. సమస్య ప్రజలు సుఖింతురు.

ఆషాఢ శుక్ల పంచమీ భౌమ వాసర ఫలము:

శ్లో॥ ఆషాఢసిత పంచమ్యాం భౌమవారో యదా భవేట్ ।
భౌమే యుద్ధం విజానీయాత్ప్ర జానాం పీడనం మహత్ ॥

తా॥ ఆషాఢ శుక్ల పంచమీ మంగళ వారమైనందున యుద్ధము ప్రజా పీడయు కల్గును.

ఆషాఢ శుక్ల నవమీ స్వాతీ నక్షత్రయుత ఫలము:

శ్లో॥ ఆషాఢే శుక్ల పక్షేతు నవమీ స్వాతి సంయుతా।
వాయుస్సర్వత్ర సంవాతి భూమౌ బీజం నవాపయేత్ ॥

తా॥ ఆషాఢ శుక్ల పక్షమున స్వాతీ నక్షత్రము నవమి తిథి యందు వచ్చుట చేత అధికమైన గాలి యుండును విత్తులు చల్లరాదు. చల్లినచో ప్రయోజన ముండదు.

ఆషాఢ కృష్ణ పక్షమున రోహిణీ యుక్త తిథి ఫలము:

ఆషాఢ కృష్ణ పక్షమున ఏకాదశి రోహిణి యుక్తమైనందున మధ్యమముగా ఫలించును.

పుష్య బ॥ అమావాస్య ప్రయుక్త వార ఫలము:

పుష్య బ॥ అమావాస్య సోమవారయినందున సస్యవృద్ధి, ప్రజాసౌఖ్యమున్నను రాజులకు రాజ్యహాని, యుద్ధము, కష్టములు అధికమగును.

గురుచార ఫలము:

వర్షము అధికము పంటలు సమృద్ధియు తూకపు వస్తువులకు ధర హెచ్చును ఉత్తరార్ధమును వర్షములు బాగుగా కురియును. పంటలు సమృద్ధిగ పండును. జనులందరు సుఖింతురు. సంకర జాతివారు నశింతురు.

శనిచార ఫలము:

వర్షము తక్కువ రాజులకు కలహములధికము. పాంచాల కాశీకురు కోసల కాశ్మీర పుళింద వంగదేశముల యందుండు ప్రజలకు హాని కలుగును. రాజయుద్ధము జనులకు రోగపీడ ఆకలిపీడ శస్త్ర బాధలు కలుగును.

మకర సంక్రాంతి నిర్ణయము

ఈ సంవత్సరము పుష్య శు॥ అష్టమి సోమవారము తేది. 14.01.2019 రోజున రాత్రి గంటలు 1-19 ని॥లకు ఘడియలు 46-12 విఘడియలు అశ్వినీ నక్షత్ర సిద్ధ నామయోగ బాలవ కరణము నందు రవిమకర రాశి ప్రవేశ ఫలము.



పులి వాహనము

మకర సంక్రాంతి పురుష ప్రవేశము:- మూడు శిరస్సులు రెండు ముఖములు నాల్గు నాలుకలు వికృత మైన నల్లని శరీరచ్ఛాయ నూరు యోజనముల ఎత్తు పన్నెండు యోజనముల వెడల్పు భీకరాకారము కల్గి యుండిన సంక్రాంతి పురుషుని నామధేయము- ధ్వాంక్షనామము - వైశ్యులకు నాశము చందన స్నానము - సుభిక్షము. రక్త వస్త్రము- రోగధాయకము. చందనగంథ లేపనము- విప్రనాశము. జాజిపుష్పము- సుశోభనము, ముత్యము ఆభరణము- శుభదాయకము. రజిత పాత్ర భోజనము- సుభిక్షము పాయసాన్న ఆహారము- పశునాశము అరటిపండు భక్షణము- అరటి ఫల నాశనము. భింది ఆయుధము- క్షుద్బాధ - వ్యాధి- అగ్నిభయము, రక్త ఛత్రము- మహాయుద్ధదాయకము- పులి వాహనము- నిశ్చింత భయం. క్రోధముఖము- జననాశము, కూర్చోని యుండును- మధ్యార్ధము. దక్షిణ దిగ్యానం-దక్షిణదేశ నాశము పక్షఫలము- దుర్భిక్షము క్షామాడంబరము. ప్రపంచ మందంతట హాహాకారములు. ప్రబలును. తిధిఫలము-ధరాభివృద్ధి. అల్పవృష్ఠి. వారఫలం- సుభిక్షము- క్షేమము- కాలఫలము. కాకములకు నష్టము. లగ్నఫలం - జలప్రళయము. ముహూర్త ఫలము రాజులకరిష్టము కలుగును.

కర్తరీ నిర్ణయము

ఈ సంవత్సరము వైశాఖ బ॥ చవితి శుక్రవారము తేది. 04.05.2018 మొదలు అధిక జ్యేష్ఠ శు॥ పూర్ణిమ మంగళవారము తేది. 29.05.2018 వరకు వాస్తు కర్తరీ దోషము.

గురుమౌఢ్య నిర్ణయం

ఈ సంవత్సరము కార్తీక శు॥ షష్ఠి మంగళవారము తేది. 13.11.2018 మొదలు మార్గశిర శు॥ విదియ ఆదివారము తేది. 9.12.2018 వరకు పశ్చాదస్తమిత గురుమౌఢ్యము దోషము.

శుక్రమౌఢ్య నిర్ణయం

ఈ సం॥రము ఆశ్వయుజ శు॥ త్రయోదశి సోమవారము తేది. 22.10.2018 మొదలు ఆశ్వయుజ బ॥ సప్తమి బుధవారము తేది. 31.10.2018 వరకు పశ్చాదస్తమిత శుక్రమౌఢ్యము దోషము.

పుష్కర నిర్ణయము :

ఈ సంవత్సరము ఆశ్వయుజ శు॥ తదియ శుక్రవారము తేది 12.10.2018 రోజున ఉదయాత్పూర్వము గం॥లు 5-31 ని॥లకు సార్థత్రికోటీ తీర్థరాజ సహిత భీమరథీనదీ పుష్కరారంభము

కందాయములు

అశ్వి	భర	కృత్తి	రోహి	మృగ	ఆర్ద్ర	పున	పుష్య	అశ్లే
2	5	0	3	6	1	4	7	2
0	1	2	0	1	2	0	1	2
2	0	3	1	4	2	0	3	1
మఖ	**పుబ్బ**	**ఉత్త**	**హస్త**	**చిత్త**	**స్వాతి**	**విశా**	**అనూ**	**జ్యేష్ఠ**
5	0	3	6	1	4	7	2	5
0	1	2	0	1	2	0	1	2
4	2	0	3	1	4	2	0	3
మూల	**పూ.షా.**	**ఉ.షా.**	**శ్ర.వ.**	**ధని**	**శత**	**పూ.భా.**	**ఉ.భా.**	**రేవ**
0	3	6	1	4	7	2	5	0
0	1	2	0	1	2	0	1	2
1	4	2	0	3	1	4	2	0

ఆది శూన్యే మహావ్యాధి మధ్య శూన్యే ఋణాధికం అంత్య శూన్యే ఫలం స్వల్పం త్రిశూన్యే నిష్ఫలం భవేత్ ॥

ఆదాయ - వ్యయములు

రాశి	ఆదా	వ్యయం	రాశి	ఆదా	వ్యయం
మేషము	2	14	తుల	11	5
వృషభము	11	5	వృశ్చికము	2	14
మిధునము	14	2	ధనుస్సు	5	5
కర్కాటకము	8	2	మకరము	8	14
సింహము	11	11	కుంభము	8	14
కన్య	14	2	మీనము	5	5

సకలాదాయము 99 వ్యయం 93

రాజ పూజ్య - రాజావమానములు

రాశి	రాజపూ	రాజావ	రాశి	రాజపూ	రాజావ
మేషము	5	7	తుల	2	2
వృషభము	1	3	వృశ్చికము	5	2
మిధునము	4	3	ధనుస్సు	1	5
కర్కాటకము	7	3	మకరము	4	5
సింహము	3	6	కుంభము	7	5
కన్య	6	6	మీనము	3	1

వర్ష సూచనలు

వివరణ :- ఇందులో సూచించిన వర్షసూచనలు, గ్రహగతుల యుతులననుసరించి వ్రాయబడినవి. ఇవేకాక తుఫాను, వాయు గుండములు కలిగి విశేష వర్షములు కురువ వచ్చును. సకాల మందు వృష్టియు అని గ్రహించగలరు.

రేవతి కార్తి తేది 31.03.2018 మొదలు తేది 13.04.2018 వరకు పాదజలం, మేక వాహనం, వాతావరణములో మార్పులు కలిగి ఉష్ణోగ్రతలు పెరుగును. కార్తె చివర దేశభేదము చేత వాయు ప్రాబల్యము కల్గి శిలా సహిత వృష్టి కలుగును చలి తగ్గును.

అశ్విని కార్తి తేది 14.04.2018 మొదలు తేది 26.04.2018 వరకు పాదజలం, గాడిద వాహనం, దేశబేధము చేత ఉరుములు మెరుపులుతో కూడిన ఖండవృష్టి కలుగును పంటలు నష్టమగును. ఎండలు అధికమగును.

భరణి కార్తి తేది 27.04.2018 మొదలు తేది 10.05.2018 వరకు అర్ధజలం కప్పవాహనం, ఎండలు అధికము అక్కడక్కడ రాళ్ళ వర్షములు ఉరుములు మెరుపులతో వర్షములు, పిడుగులు పడి ప్రజలకు వ్యాధులు కలుగును.

కృత్తి కార్తి తేది 11.05.2018 మొదలు 24.05.2018 వరకు నిర్జలం, ఎలుక వాహనం, ఎండవడలధికము, తాపమధికము ప్రజలకు, పశువులకు హాని ఆకులు రాలిపోవును. 12, 13, 14, 15 తేదీలలో ఋతుపవనములు లక్షద్వీపములనుతాకును.

రోహిణి కార్తి తేది 25.05.2018 మొదలు 07.06.2018 వరకు పాదజలం, గుఱ్ఱం వాహనం, 1,2,3,4 తేదీలలో రుతుపవనములు కేరళను తాకును. ఎండలు తగ్గుముఖం పట్టును. అక్కడక్కడ తొలకరి వర్షములు వాయుబీభత్సం కలుగును.

మృగశిర కార్తి తేది 08.06.2018 మొదలు 21.06.2018 వరకు పాదజలం, మేకవాహనం 8, 9, 10 తేదీలలో దేశమంతట తొలకరి వర్షములు కల్గి వాతావరణం మార్పుచెందును సస్యానుకూల వర్షములు పడును.

ఆర్ద్ర కార్తి తేది 22.06.2018 మొదలు 05.07.2018 వరకు పూర్ణజలం, ఏనుగు వాహనం, శుక్రుడు అమృత జలనాడులలో సంచరించుటవల్ల విశేష వర్షములుండును. అన్ని రకములైన విత్తనములు మొలకెత్తును. ప్రజలకు అనారోగ్యము కలుగును పశువులకు మేలు కలుగును.

పునర్వసు కార్తి తేది 06.07.2018 మొదలు 19.07.2018 వరకు పూర్ణజలం కప్ప వాహనం, అధిక వర్షములుండును దేశమంతట కుంభవృష్టియు కలుగును ఉత్తర భారతములో వరదలు వచ్చును. ఋతుపవనములు బలపడును తేది 14, 15, 16, 17, 18, 19 తేదీలలో వర్షములు కురియును.

పుష్యమి కార్తి తేది 20.07.2018 మొదలు 02.08.2018 వరకు అర్ధజలం, గాడిద వాహనం 27, 28, 29, 30 తేదీలలో వర్షములు కురియును ఉత్తరాఖండ్ ప్రాంతములో వరదలు వచ్చును. ఆషాడ బ॥ చతుర్థి పూర్వాభాద్ర నక్షత్రముతో చేరినందున భవిష్యత్తులో భారీ వర్షములు కురియు అవకాశముకలదు.

ఆశ్లేష కార్తి తేది 03.08.2018 మొదలు 16.08.2018 వరకు పూర్ణ జలం నక్కవాహనం 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16 తేదీలలో భారీ వర్షములుండును బీహార్ పశ్చిమ బెంగాల్ ప్రాంతములలో వరదలువచ్చును.

మఖ కార్తి తేది 17.08.2018 మొదలు 30.08.2018 వరకు అర్ధజలం బత్తే వాహనం "మృగేభిన్నే మఖేగర్జి" 24, 25, 26, 27 తేదీలలో ఉరుములతో కూడిన వర్షములు కురిసి నదులు చెరువులకు నీరు సమృద్ధిగా చేరును.

పుబ్బ కార్తి తేది 31.08.2018 మొదలు 13.09.2018 వరకు పూర్ణజలం ఏనుగు వాహనం కార్తి ప్రారంభము నుండి కుంభవృష్టియు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతములలో వరదలు వచ్చును భాగ్యనగరం నీటితో అతలాకుతలమగును. అల్ప ద్రోణి ప్రభావముండును తేది 4 నుండి 12 మధ్య అధిక వర్షములుండును.

ఉత్తర కార్తి తేది 14.09.2018 మొదలు 26.09.2018 వరకు పాదజలం నెమలివాహనం, కుండపోత వర్షములు అక్కడక్కడయుండును తెలంగాణ ప్రాంతములో విశేషించి మంచి వర్షములు కురియును భాగ్యనగరం అల్లకల్లోలమగును.

హస్త కార్తి తేది 27.09.2018 మొదలు 10.10.2018 వరకు పూర్ణ జలం. బత్తేవాహనం, కుండపోతవర్షములు అల్పద్రోణి ప్రభావంచే తెలంగాణ, ఆంధ్రప్రాంతములలో వరదలు వచ్చును నదీనదములు చక్కగా ప్రవహించును 4, 5, 6, 7, 8, 9 వర్షము కలుగును.

చిత్త కార్తి తేది 11.10.2018 మొదలు 23.10.2018 వరకు పూర్ణ జలం కప్ప వాహనం దేశమంతట విశేష వర్షములు, తుఫానులు రావడం, సంపూర్ణ కుండపోత వర్షములు కురిసి చెరువులు, కుంటలు తెగిపోవును.

స్వాతి కార్తి తేది 24.10.2018 మొదలు 06.11.2018 వరకు పూర్ణ జలం నెమలి వాహనం అల్పద్రోణి ప్రభావం అస్సాం, ఒరిస్సా, ఆంధ్ర ప్రాంతములలో వరదలు వచ్చును. 29, 30, 31, 1, 2, 3, 4, 5, 6 తేదీలలో వర్షములుండును.

విశాఖ కార్తి తేది 07.11.2018 మొదలు 19.11.2018 వరకు పూర్ణజలం గుఱ్ఱం వాహనం 7, 8 తేదీలలో వర్షములు, తుఫాన్ వాతావరణము, ఈదురుగాలులు ప్రారంభమగును. చలి ఆరంభమగును ప్రజలకు బాధలు కలుగును.

అనూరాధ కార్తి తేది 20.11.2018 మొదలు 02.12.2018 వరకు అర్ధజలం నక్కవాహనం ఉష్ణోగ్రతలు తగ్గును పైరగాలులు వీచును తుఫాన్‌లు వచ్చి ఉపద్రవములు ఏర్పడును.

జ్యేష్ఠ కార్తి తేది 03.12.2018 మొదలు 15.12.2018 వరకు నిర్జలం ఎలుక వాహనం, చలి బాగా అధికము పైర గాలులు కల్గి ప్రజలకు నష్టము 10, 11, 12, 13, 14, 15 తేదీలలో పెనుమార్పులు సంభవించు అవకాశము కలదు జాగ్రత్త యవసరము.

మూల కార్తి తేది 16.12.2018 మొదలు 28.12.2018 వరకు అర్ధజలం వాహనం, ఆకాశం మబ్బులతో నిండియుండును మంచు కురియును ప్రకృతి వైపరీత్యములు కలుగును. చలిబాధయధికమగును.

పూర్వాషాఢ కార్తె తేది 29.12.2018 మొదలు 10.01.2019 వరకు పాదజలం కప్ప వాహనం ఆకాశం మబ్బులతో కూడి పైర గాలులు వీచును అల్పద్రోణి ప్రభావముండును. కాశ్మీర్, ఢిల్లీ ప్రాంతాలలో మంచు అధికముగా కురియును.

ఉత్తరాషాఢ కార్తె తేది 11.01.2019 మొదలు 23.01.2019 వరకు పూర్ణజలం, నెమలి వాహనం, ఉత్తర భారతమున మంచుకొండలు విరిగి పడును. అక్కడక్కడ వర్షములు కురియును. చలియధికమగుట చేత ప్రజలు వ్యాధిగ్రస్థులగుదురు.

శ్రవణ కార్తె తేది 24.01.2019 మొదలు 05.02.2019 వరకు నిర్జలం గాడిద వాహనం అక్కడక్కడ వర్షములు మంచుయధికము చలి బాగా యుండును ఉత్తరభారతమున చల్లటి గాలులు వీచును.

ధనిష్ఠ కార్తె తేది 06.02.2019 మొదలు 18.02.2019 వరకు నిర్జలం నక్క వాహనం తుషారవృష్టి చలి అధికముగా ఉండి ప్రజలకు అనారోగ్యములు కలుగును.

శతభిష కార్తె తేది 19.02.2019 మొదలు 04.03.2019 వరకు నిర్జలం నెమలివాహనం చలిబాధ తగ్గ ముఖం పట్టును. ఆకాశం నిర్మలముగా నుండును ఉష్ణోగ్రత పెరుగును.

పూర్వాభాద్ర కార్తె తేది 05.03.2019 మొదలు 17.03.2019 వరకు పూర్ణజలం గాడిద వాహనం, వాతావరణం మార్పుచెందును, ఉష్ణోగ్రత పెరుగును.

ఉత్తరాభాద్ర కార్తె తేది 18.03.2019 మొదలు 30.03.2019 వరక నిర్జలం, నక్కవాహనం, ఎండలు హెచ్చును ప్రజలకు నష్టము కలుగును.

రేవతి కార్తె తేది 31.03.2019 మొదలు 13.04.2019 వరకు నిర్జలం ఎలుక వాహనం. దేశభేదమున అక్కడక్కడ శిలాసహిత ఖండ వృష్టియు కలుగును ఎండలు అధికము వేడి అధికముగా ఉండుటచే ప్రజలకు బాధకలుగును.

మార్కెటు ధరలు

వివరణ : ఈ క్రింద సూచింపబడుచున్న ధరలు చంద్రోదయం గ్రహసంచారముల ననుసరించి వ్రాయబడినవి యివి సూచితములు వ్యాపారులు గ్రహించి సమయానుకూల నిర్ణయములు తీసుకొని అధిక లాభములు ఆర్జింతురు గాక!

చైత్రమాసం రస వస్తువులు నూనే, చెఱకు బెల్లం, మిర్చి, ధాన్యము, నువ్వులు, బంగారం, వెండి ఇసుక, సిమెంటు, బియ్యం, గోధుమలు, కందులు, పొగాకు, వేరుశనగ, ఎలక్ట్రికల్ గాజు స్టీల్, నూనె వస్తువులు, కూరగాయలు మొదలగు వస్తువులకు ధరలు అధికముగా ఉండును.

వైశాఖ మాసం బంగారం, వెండి పాలు, వెన్న, నెయ్యి, కూరగాయలు, పప్పు దినుసులు, జీడిపప్పు, చింతపండు, ఆముధములు, పసుపు, కాగితము, కలప, ఇసుక, ఇటుక, సిమెంటు, ప్రత్తి, కాఫీ పొడి, తేయాకు, ఆవాలు, కందులు, మినుములు, రాగులు, చెరుకు, మొక్కజొన్న, నువ్వులు, వడ్లు, పంచదార, ధనియాలు, అవిసెలు, శొంఠి, వెల్లుల్లి, ఉల్లి, మిర్చి, ఎలక్ట్రానిక్, సాంకేతిక వస్తువులకు ధరలు పెరుగును.

అధికజ్యేష్ఠ మాసం నువ్వులు, కుసుమలు, వేరుశనగ, రసవస్తువులు నూనె, చెరుకు, బెల్లం, బఠానీలు, మిర్చి ధాన్యము, ఇసుక, సిమెంటు, కూరగాయలు, ఇస్తరాకులు, బియ్యం, గోధుమలు మొదలగు వస్తువులకు ధరలు సమముగా ఉండును.

ఆషాఢమాసం చింతపండు, పెసలు, కందులు, బంగారం, వెండి ధనియాలు, బియ్యము ధాన్యము బొబ్బర్లు, పోపు గింజలు, మినుములు, పంచదార, ఉప్పు, బెల్లం, మొక్కజొన్న, మిర్చి, కొబ్బరి, కాగితము నూనెపొట్టు ధాన్యములు మొదలగు వస్తువుల ధరలు అధికమగును.

శ్రావణమాసం నూనెలు, బెల్లము, టెంకాయలు, ప్రత్తిదారము, చింతపండు, మిర్చి ధాన్యము, సుగంధ ద్రవ్యములు, వేరుశనగ, రవ్వ, శనగపిండి, బంగారం, వెండి, ఇత్తడి, కంచు, అల్యూమినియం, లోహములు ఉల్లి, వెల్లుల్లి, కర్పూరం, శొంఠి, వస్త్రములు, జిలకర్ర, జనపనార, చెఱకు పసుపు, పువ్వుల ధరలు అధికంగా ఉండును.

భాద్రపద మాసం తిను బండారము మాంస పదార్థములు, మత్తు పదార్థములు, లోహపు వస్తువులు, కాయపుదినుసులు, చర్మములు, కలప, ఇనుము, ఉప్పు, కాఫీ పొడి, బఠానీలు, చెరుకు, కొబ్బరి నూనె, చింతపండు, కొర్రలు, మిర్చి, దాణ వస్తువులు, అపర ధాన్యములు, నువ్వులు, రాగులు, కందులు, బెల్లం, బియ్యం, మినుములు, కాల్షియం, కొబ్బరి కాయలు మొదలగు వస్తువులకు అధిక ధరలు పెరుగును.

ఆశ్వయుజమాసం బంగారు ఆభరణముల వస్తువుల ధరలు తగ్గును. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగును. సుగంధ వస్తువులు భూములు, పొట్టు ధాన్యములు, లోహములు, బెల్లము, నూనె వస్తువులు, ధాన్యము, ఉల్వలు, శనగలు, పసుపు, కెంపులు, అపరాలు, కరక్కాయలు, ప్రత్తి, లక్క, నెయ్యి, జనపనార, గోనె సంచులు ధరలు కలివిగానుండును.

కార్తీక మాసము ముత్యములు, ఆభరణములు, బంగారం, వెండి, ఆముధం, నెయ్యి, కిరసనాయిల్, ధాన్యము, మిర్చి, పొగాకు, ప్రత్తి, నూనె వస్తువులు, పేపరు, ప్లాస్టిక్, పాదరసం, శొంఠి, కర్పూరం, సిమెంటు, కలప, పటిక గంధము, వేరుశనగ, వడ్లు, యవలు, ద్రావకాలు, లక్క, తమలపాకులు, గృహనిర్మాణ వస్తువుల ధరలు హెచ్చుగానుండును స్టాక్ మార్కెట్లు షేర్ ధరలు తగ్గును.

మార్గశిర మాసము నెయ్యి, నూనె, నువ్వులు, ప్రత్తి, దూది, దారము, ముతక ధాన్యము, ప్లాస్టిక్ వస్తువులు, అలంకారపు వస్తువులు, తినుబండారములు, బంగారం, వెండి, రియల్ ఎస్టేట్స్ భూములు, పసుపు, ఆముధము, ఉల్లి, వెల్లుల్లి, అల్లం, ఇనుము, సిమెంటు, కలప, మొక్కజొన్న, బొబ్బర్లు, మిర్చి, ధాన్యము, పొగాకు, బియ్యం, కాఫీ గింజలు, టీ, బియ్యం ధరలు కలవిగా ఉండును.

పుష్యమాసము మినుములు, ఉలవలు, ధాన్యము, మిర్చి, కందులు, వేరుశనగ, అపరధాన్యములు, కొబ్బరికాయలు, మామిడి, పనస, అరటి, నారింజ, వెండి, బంగారం, పెట్రోల్ ఆయిల్స్, కొబ్బరి నిత్యవసర వస్తువులు, పొగాకు, రసాయనిక ఎరువులు, అల్లం, తేనె, లక్క, ఖర్జూరం, జీడిపప్పు, గంధం, బియ్యం, పొట్లు ధాన్యము, ఆముధాలు, సిమెంటు ధరలు వడిదుడుకులుగా ఉంటూ ధరలు నిలబడియుండును.

మాఘమాసము సుగంధ ద్రవ్యములు అపరధాన్యములు బంగారం, వెండి, రాగి, రసాయనపు వస్తువులు, జీడిపప్పు, ఆవాలు, శొంఠి, శనగలు, ధనియాలు, నూలు చేనేత రంగులు, మిర్చి, మినుములు, ఉప్పు, చింతపండు, బెల్లం, పసుపు, రంగులు, చీటి వస్తువులు, సర్వధాన్యముల ధరలు పెరుగును.

ఫాల్గుణ మాసము గృహోపకరణ వస్తువులు కలప, స్టీలు ధరలు సమము నిత్యావసర వస్తువుల ధరలు సమము బంగారం, వెండి, ఇనుము, కంచు ద్రావకములు, ప్లాస్టిక్ వస్తువులు, రసవస్తువులు, కిరోసిన్, గ్యాస్, పెట్రోల్, కొబ్బరి నూనె, పంచదార, వెల్లుల్లి, మిర్చి, వస్త్రములు, సజ్జలు, మెంతులు, అల్లం, గంధం, శొంఠి, లవంగాలు, జీడిపప్పు, వంట చెరకు, సాంబ్రాణి మొదలగు వస్తువులకు ధరలు పెరుగును.

మేషాది ద్వాదశ రాశి ఫలితములు

వివరణ : ఈ గ్రహచార ఫలములు 108 మందికే సూచితము. కోట్లాది జనాభా గల దేశమందు వీనినే ప్రమాణముగా ఎంచుకోకూడదు. ప్రతివారి జనన సమయమునగల గ్రహఫలములే వాస్తవము. జన్మ నక్షత్రమునకు సూచితములు. నామనక్షత్రములతో చూచుకొను వారికి 10% ఫలితములు కలుగును. అశుభ ఫలములు కలిగినపుడు తగిన శాంతి చేసుకోవలెను. శుభములైనను అశుభములైనను ఒకరికే వర్తించవు. జాతక ఫలము వయస్సు వృత్తిననుసరించి ఉండును. సర్వభూతములయందు దయకలిగి సత్యధర్మములు కలవారికి కష్టములు కలుగవని గ్రహించవలెను.

మేషరాశి (చు, చె, చో, ల, లీ, లు, లే, లో, అ)



ఈ అక్షరములు కల ఈ రాశివార్కి ఆదాయం 2, వ్యయం 14 పూజ్యం 5 అవమానము 7. ఈ రాశి వారి స్త్రీ పురుష లక్షణములు :- అభిమానవంతులు, తీవ్ర కోపం, ఆలోచన తక్కువ. చేయుపనులందు ఆలస్యమును సహించరు. ఇతరులకు లొంగియుండరు. ప్రక్కవాళ్ళ విషయం పట్టించుకోరు. పొగడ్తలకు లొంగగలరు. కోరికలు ఎక్కువ కాని నెరవేరుట తక్కువ. చిన్న తనమున అనేక కష్టములు పడి పైకి వచ్చుదురు. ప్రతి విషయంలోను నిదానం తక్కువ. ముక్కు సూటిగా పోవటం నిజాయితీగా బ్రతకాలి అనే మనస్తత్వము కల్గి ఉందురు. తొందరపాటు పనులు, అవసరమైతే అబద్ధమాడుటకు సందేహించరు. ధైర్య సాహసములు కలవారు నిర్మొహమాటంగా మాట్లాడుట ఎవరికి భయపడకపోవుట అహంభావమధికము స్వతంత్ర అభిప్రాయములు, సహనము ఓర్పు వినయము లౌకక జ్ఞానము అలవరచుకొనినచో జీవితమున అపజయములు కలుగవు.

ఈ రాశి వారికి 7, 8లో గురువు 9లో శని, 4, 3లో రాహువు 10, 9లో కేతువు సంచారము చేత చేయు వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవసాయ రంగాల వారికి అభివృద్ధియు నూతన వ్యాపారాభివృద్ధియు అనుకున్న పనులు నెరవేరుటయు గృహమున శుభకార్యాచరణములు నూతన గృహ నిర్మాణము, బంధుమిత్ర సమాగమము ఉద్యోగస్థులకు ప్రమోషన్లు ఎగుమతి దిగుమతి వ్యాపారములు కల్సి వచ్చుటయు వ్యాపారములందు విశేష లాభములు సంతోషమధికము విదేశీ ప్రయాణములు నూతన వస్తువులు కొనుగోలు వ్యవసాయమందు అధికలాభము న్యాయవాదులకు వైద్యులకు అధికారులకు వృత్తిపరంగా విశేష కీర్తి ప్రఖ్యాతులు లభించును. ప్రయాణములందు లాభములు, బట్టలు, స్టేషనరీ లేడీస్ ఎంపోరియం రవాణా, ఆహార సంబంధమైన వ్యాపారములు బాగుండును. అధికాదాయము కలుగును. గృహమందు మంచి ఆరోగ్యము దేవతాదర్శనములు పిల్లలకు విదేశాలలో చదువుకోవడానికి అవకాశము వచ్చును. కోర్టు వ్యవహారములయందు జయము జాయింటు వ్యాపారముల వారికి లాభములధికము ఆదాయమధికము వస్తువులు కొనుగోలు చేయునపుడు జాగ్రత్తగా మెలగవలయును రావల్సిన ధనం చేతికందుటయు ప్రభుత్వ పనులు నెరవేరుటయు తోటివారితో సహాయము లాభించును. రియల్ ఎస్టేట్ రంగాల వారికి మంచి రోజులు వచ్చి వ్యాపారం పెరుగును. వాక్ చాతుర్యం శక్తి సామర్థ్యాలు మంచి ఫలితాలనిస్తాయి. రాజకీయ వ్యవహారములయందు జయము ఆరోగ్య తేజస్సు యత్న కార్య సాఫల్యతయు మనస్సునందు సంతోషము భోజన సౌఖ్యము శరీర బలము నూతన వస్త్ర, వస్తు ప్రాప్తియు సుగంధ లాభములుండును. చోరాగ్ని రాజబాధలు అధైర్యము కఠినముగ మాటలాడుటయు కోపమధికము హద్దుమీరి ప్రవర్తించుట వివిధ రూపముల కష్టములు ప్రాప్తించుటయు పాపకర్మలందాసక్తియు ప్రయత్నకార్యములు చెడిపోవుటయు చేయు వృత్తులకు భంగము మనస్తాపము అపకీర్తియు కుటుంబమునందు కలహములు ధనధాన్య నష్టము త్రిప్పుటయు సంఘమున గౌరవము కాపాడుకోవలయును. జాగ్రత్తయవసరము. కావున ఈ రాశివారు ప్రతినిత్యము సుందరకాండ సప్తసర్గ పారాయణము మొనరించిన శుభములు కలుగును. ఈ రాశి వారికి మంగళ, గురు, శుక్రవారములు 9, 18, 27 తేదీలు అనుకూలముగా ఉండును. 12, 15, 21, 24, 29, 30 తేదీలు మధ్యమము. అశ్వినివారు వైఢూర్యము, భరణివారు వజ్రము, కృత్తిక వారు కెంపును ధరించి శుభ ఫలితములు పొందగలరు.

వృషభరాశి (ఈ, ఉ, ఏ, ఓ, వా, వీ, వు, వే, వో)



ఈ అక్షరములు కల ఈ రాశివార్కి ఆదాయం 11, వ్యయం 5 పూజ్యం 1 అవమానము 3. ఈ రాశివారి స్త్రీ పురుష లక్షణములు :- స్థిరమైన ఆలోచనలు కల్గియుందురు. సంఘములో పరిచయములు అధికము మంచి ఆలోచనాపరులు ఏదైనా అవమానము జరిగితే మనస్సులో పెట్టుకొని సమయం వచ్చినప్పుడు ప్రతీకారం తీర్చుకోవటం వీరి లక్షణము. ఆత్మస్థైర్యం ఎక్కువ అచంచలమగు నిశ్చయత్వము దయా దాన గుణము క్షమాగుణము మంచి వస్త్రములు శుచియైన ఆహారము గ్రహించుటయందు అభిరుచి స్థిరత్వము. ఆనందము ధృడత్వము వాత్సల్యము విలాసవంతులు జీవితము సుఖముగా వుండును. సంపాదన బహువిధములుగా ఉండును. స్వలాభ బుద్ధి సమయము కాని పట్టుదల వలన కొన్ని నష్టములు కూడా వచ్చును.

ఈ రాశి వారికి 6, 7లో గురువు, 8లో శని, 3, 2లో రాహువు, 9, 8లో కేతువు సంచారము చేత చేయు వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవహారములయందు జాగ్రత్తగా మెలగవలయును. సర్వత్ర ఆటంకములు జాయింటు వ్యాపారములయందు నష్టము న్యాయ స్థానములయందు వివాదాస్పదమైన అంశములు వాయిదాలు పడుతాయి. ఉద్యోగస్తులకు ఆటంకములు స్థాన చలన సూచనలు గృహమందు శుభకార్యాచరణము నమ్మిన వారి వలన మోసములు బంధుమిత్ర విరోధము అధికారుల నుండి కష్టములు ప్రయాణములందు నష్టములు ప్రభుత్వ పనులు ఆలస్యముగా జరుగుట తీర్థయాత్రా ఫలప్రాప్తియు పుణ్యతీర్థ సందర్శనము దారా పుత్ర విరోధము స్వజనులతో కలహము, చోరుల వల్ల అగ్ని వల్ల రాజులవల్ల భయము కలుగును. ధననష్టము ప్రాణ సందేహము ఆకస్మిక అపాయములు సంభవించును. అపకీర్తియు మనస్తాపము సహోదరులతో కలహములు వివిధ రూపముల కష్టములు ప్రాప్తించుటయు పశునష్టము ధనధాన్య నష్టములు త్రిప్పుట ఆరోగ్యమునందు జాగ్రత్తయవసరము సంఘమున గౌరవము కాపాడుకొనవలయును. రాజకీయ వ్యవహారములయందు జయము ఆరోగ్యము తేజస్సు బలము అనుకున్న పనులు నెరవేరుటయు ధనలాభము స్త్రీసౌఖ్యము భోజన సౌఖ్యము మంచి ఆలోచనలు బంధుమిత్రుల కలయిక గౌరవాభివృద్ధియు నూతన వ్యక్తుల పరిచయములు సౌభాగ్యము శరీర బలము కీర్తియు ప్రజలలో మాట పలుకుబడితనము వివిధ రూపముల ధనలాభము నూతన వస్తువుల కొనుగోలు కష్టములు తొలగిపోవుటయు క్రయ విక్రయములయందు జాగ్రత్తగా మెలగిన లాభములు అధికము మంచి ఆరోగ్యము అకాల భోజనము జ్ఞాతులతో విరోధము మనోవిచారము శరీర ఆయాసము శరీరము శుష్కించుటయు స్థాన చలనములు శరీర శ్రమయు ఆపదలు సంభవించుట హృదయ ఆందోళన ఉత్సాహభంగము కుటుంబ కలహములు ప్రయాణమునందు ఆటంకములు మొదలగు మిశ్రమ ఫలితములుండును. కావున ఈ రాశి వారు ప్రతినిత్యము ఆదిత్య హృదయము, గాయత్రీ రామాయణము పఠించిన శుభములు కలుగును. ఈ రాశివారికి మంగళ, గురు, శుక్రవారములు 7, 15, 24 తేదీలు శుభదాయకము. 3, 9, 12, 18, 21, 27, 30 తేదీలు అనుకూలము. కృత్తిక వారు కెంపును, రోహిణి వారు ముత్యము, మృగశిరవారు పగడమును ధరించిన శుభ ఫలితములు కలుగును.

మిథునరాశి (కా, కి, కూ, ఘ్ఙ, ఛ, కె. కో, హ)

ఈ అక్షరములు కల ఈ రాశివార్కి ఆదాయం 14, వ్యయం 2 పూజ్యం 4 అవమానము 3. ఈ రాశి వారి స్త్రీ పురుష లక్షణములు :- ఏకాగ్రత తక్కువ చురుకుధనము ఎక్కువ. ఎప్పుడును ఆలోచించుదురు. బుద్ధిశ్చాంచల్యం చక్కని వాక్చాతుర్యము హాస్య సంభాషణ అనేక విషయాలలో ప్రజ్ఞ కలిగి ఉండడం స్త్రీ క్రీడలయందాసక్తి, పరోపకార పరాయణులు, డబ్బు, పేరు, కీర్తి, ప్రేమ, ఉద్యోగం అంతస్తులు వేటితోను వీర్కి సంతృప్తి ఉండదు.



జ్ఞాపశక్తి యధికము మంచి వాగ్ధోరణి. హాస్య ప్రియత్వము, గర్వము భక్తి పారవశ్యమధికము, అధికార భోగ భాగ్యములు, వ్యక్తుల యొక్క పరిస్థితులను బట్టి మంచి చెడులాలోచించు స్వభావము అదృష్టము చంచలముగ నుండును. జీర్ణకోశ సంబంధ వ్యాధులు లివరు మూత్రపిండ విషయములందు జాగ్రత్తయవసరము.

ఈ రాశి వారికి 5, 6లో గురువు, 7లో శని, 2, 1లో రాహువు 8, 7లో కేతువు సంచారము చేత చేయు వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవసాయ రంగాల వారికి మిశ్రమ ఫలితములుండును. గృహమందు శుభకార్యాచరణము నూతన గృహ నిర్మాణము యజ్ఞయాగాది క్రతువులు జరుపుటయు ఉద్యోగస్తులకు ప్రమోషన్లు ఆలస్యముగా వచ్చుటయు, స్థాన చలన సూచనలు జాయింటు వ్యాపారములయందు చిక్కులు, ఉద్యోగములో మార్పులు మానసిక ఆందోళన జాగ్రత్తగా మెలగవలయును. మానసిక వత్తిడులధికము. ప్రయాణములందు ఆటంకములు వాహన ప్రమాదములు శస్త్ర చికిత్సలు కుటుంబమునందు వైరము చెడు సహవాసము అపనిందలు అవమానములు నమ్మిన వారి వలన మోసము రావల్సిన ధనం చేతికందకుండుట అనవసరపు ఖర్చులు భార్యభర్తల మధ్య విభేదాలు నూతన వ్యక్తుల నమ్మరాదు. స్వజనులతో కలహము చోరాగ్ని రాజబాధులు భయమధికము మనోవిచారమధికము దూరదేశ సంచారము ధననష్టము ప్రాణభయము నానావిధ కష్టములు తరుచు ప్రయాణములు క్రూర జంతువుల వలన భయములు కలుగును. సౌభాగ్యము వివిధ రూపముల ధన లాభము ఆత్మ విశ్వాసము శరీర బలము సంఘమున కీర్తియు ప్రజలలో మాట పలుకుబడితనము సూక్ష్మబుద్ధి పరాక్రమము నూతన వ్యక్తులతో పరిచయములు నూతన పనులు తలపెట్టుట కృషి వరులకు అధిక లాభములు రావల్సిన ధనం చేతికందుట దేహసౌఖ్యము వస్త్ర లాభము తీర్థయాత్రా ఫలప్రాప్తి. పుణ్యతీర్థ సందర్శనము చేయువృత్తులయందు అభివృద్ధియు కుటుంబమునందు సౌఖ్యము ఉత్సాహమధికము బంధుమిత్ర సమాగమము గౌరవాభివృద్ధియు క్రయ విక్రయమూలమున ధనలాభము పరోపకార్యములు చేయుట హృదయానందము ఉల్లాసమధికము రాజకీయ వ్యవహారములయందు జయము కలుగును. అకాల భోజనము పరివారముతో కలహము దేహజాడ్యము చంచల బుద్ధియు ప్రయత్న కార్య విఘ్నములు శరీర పీడయు శతృవృద్ధియధికము. కావున ఈ రాశివారు ప్రతిరోజు విష్ణుసహస్రనామ స్తోత్రము మరియు రామరక్షాస్తోత్రము, ఆదిత్య హృదయము పఠించిన శుభములు చేకూరును. ఈ రాశి వారికి ఆది, మంగళ, బుధ, గురు, శని, శుక్రవారములు 2, 3, 4, 5, 9 తేదీలు శుభదాయకములు మృగశిర వారు పగడమును, ఆర్ద్రవారు గోమేధికము పునర్వసు వారు పుష్యరాగమును ధరించిన శుభ ఫలములు పొందగలరు.

కర్కాటకరాశి (హి, హు, హే, హో, ఢా, డీ, డూ, డె, డో)



ఈ అక్షరములు కల ఈ రాశివారికి ఆదాయం 8 వ్యయం 2, పూజ్యం 7 అవమానము 3. ఈ రాశివారి స్త్రీ పురుష లక్షణములు :- మంచి రాజకీయ వేత్తలు. జీవితంలో జరిగిన అనుభవాలు అనుభూతులు మనస్సును ఒక విధంగా బయటపెట్టరు. ప్రతిది ఆలోచించడం వీరి లక్షణము. మనస్సు క్షణము కోపం క్షణము తాపము ఓర్పు తక్కువ ప్రేమ ద్వేషము అతి సూక్ష్మవిషయములయందు చక్కని ఊహా కల్పనాశక్తి సమయము సందర్భము లేకుండా ఆవేశపడుట ఊహలకు తప్పులేకుండ అంచనాలు వేయు సామర్థ్యము కలవారు. చిత్తమయిన ప్రవర్తన అంతర శతృవులుందురు. నియమబద్ధమైన జీవితము నిశ్చలమైన స్వభావముండదు. నమ్మకములుండవు. ఔదార్యముండదు. లలిత కళలందు అభిరుచి మంచి వాగ్ధాటి పైకి మెత్తగా కనిపించినా అవసరమైనప్పుడు ధైర్య సాహసాలు చూపిస్తారు.

ఈ రాశి వారికి 4, 5లో గురువు, 6లో శని, 1, 12లో రాహువు, 7, 6లో కేతువు సంచారము చేత చేయు వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవహారములయందు ఆటంకములున్నను జయము కలుగును. స్థిరత్వము లేకపోవుటయు అపకీర్తియు ధనవ్యయము స్థాన చలనములు అకారణ కలహములు కుటుంబ కలహములు దేశ సంచారము రోగభయము నానావిధ కష్టములు ప్రాప్తించుటయు ధననష్టము తరచు అవాంతరములు నేత్ర రోగము శతృమూలమున భయము ప్రయత్న కార్యములు చెడుటయు ప్రయాణములధికము గృహమందు కలహములు బంధుమిత్ర విరోధము నూతన వ్యక్తుల నమ్మరాదు జాగ్రత్తగా మెలగవలయును. సూక్ష్మబుద్ధియు పరాక్రమము శతృనాశనము, ధనధాన్య లాభములు బంధుమిత్ర సమాగమము నూతన గృహ నిర్మాణము స్త్రీలకు సౌఖ్యము సంతోషము బుద్ధి బలము ప్రయత్న కార్యములందు జయము మధుర పదార్థ భక్షణము నూతన పనులు తలపెట్టుట నూతన వ్యక్తుల కలయిక పరిచయములు మంచి ఆరోగ్యము కులాచారములను పాటించుటయు సంఘమున గౌరవాభివృద్ధియు విద్వాంసులతో పరిచయములు కుటుంబ జీవితములో సౌఖ్యము కీర్తియు దేహసౌఖ్యము వస్త్రలాభము రాజకీయ వ్యవహారములయందు జయము ఉద్యోగస్థులకు ప్రమోషన్లు చేయు వృత్తులయందు అభివృద్ధియు భూగృహాదుల కొనుగోలు శుభకార్యాచరణము తీర్థయాత్రా ఫలప్రాప్తి పుణ్య తీర్థ సందర్శనము సౌఖ్యము. ప్రయాణములధికము ఉత్సాహమధికము విలువైన వస్తువులు కొనుగోలు విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించుదురు ఎగుమతి దిగుమతి వ్యాపారాదులు రాణించును స్థిరాస్తులు కొనుగోలు అపరధాన్యములందు విశేషలాభములు ఆభరణములు కొనుట మనస్సునందు సంతోషము దేవతాదర్శనములు విలాసవంతమైన జీవనము గడుపుటయు ఆర్థిక వ్యవహారములు బాగా కల్సివచ్చును ఆదాయం పెరుగును. మధ్యవర్థిత్వము పనికిరాదు. సమయానికి తగిన నిర్ణయము తీసుకొని నష్టం రాకుండా జాగ్రత్త వహించవలయును. విందులు వినోదములు సంతృప్తినిచ్చును. ఈ రాశి వారు ప్రతినిత్యము సుందరకాండ సంగ్రహము పఠించిన ఆటంకములు తొలగి సంకల్పించిన కార్యములు త్వరగా నెరవేరును. ఈ రాశి వారికి ఆది, బుధ వారములు శుభప్రదములు. సోమ, మంగళ, గురు, శుక్ర వారములు, 1, 11, 20, 29 తేదీలు యోగదాయకములు. పునర్వసు వారు పుష్యరాగము పుష్యమి వారు నీలమణి ఆశ్లేషవారు పచ్చను ధరించిన శుభ ఫలితములు కలుగును.

సింహరాశి (మ, మీ, ము, మే, మో, టా, టీ, టు, టే)



ఈ అక్షరములు కల ఈ రాశి వార్కి ఆదాయం 11, వ్యయం 12, పూజ్యం 3 అవమానము 6. ఈ అక్షరములు గల ఈ రాశి వారి స్త్రీ పురుష గుణములు :- విశాలహృదయము అభిమానవంతులు పరోపకార గుణము కలవారు. పొగడ్తలకి లొంగిపోతారు. ఎంత త్వరగా కోపం వస్తుందో అంత త్వరగా కోపం పోతుంది. మర్యాద జరగకపోయినా పర్వాలేదు. కాని అవమానము మాత్రం జరిగితే సహించరు. అభిమానము, పట్టుదల ఆదర్శము అందరిని మించవలెనను కుతూహలము చురుకుదనము తొందరపాటు పశ్చాతాపము పరాక్రమ శాలురు అలంకారప్రియులు అహంభావం ఎక్కువ గర్వం తగ్గించుకుంటె రాణించగలరు. దృఢమైన అభిప్రాయాలు ఆలోచనలు ఉంటాయి. గృహ అలంకరణయందు పరిశుభ్రంగా ఉంచుటలోను ఎక్కువ శ్రద్ధవహించగలగుతారు.

ఈ రాశి వారికి 3, 4లో గురువు 5లో శని 12, 11లో రాహువు 6, 5లో కేతువు సంచారము చేత చేయు వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవహార రంగములయందు మిశ్రమ ఫలము అధికంగా ఉండును. మనోవిచారము బంధుమిత్ర విరోధము దరిద్ర బాధలు శరీర పీడయు ఉద్యోగ భంగము కలహములు స్థిరత్వము లేకపోవుటయు అపకీర్తియు ధనవ్యయము స్థాన చలన సూచనలు అకాల భోజనము వాహన ప్రమాదములు కుటుంబమునందు విరోధము వ్యర్థ సంచారము ప్రయత్న కార్యములు నెరవేరకుండుటయు దాయాదుల వలన కలహములు నీచుల పరిచయముల వలన కష్టములు సంభవించుటయు జాయింటు వ్యాపారములయందు నష్టములు నమ్మిన వారి వలన మోసములు రాబోవు ధనలాభములకు తరచు అవాంతరములు కలుగుటయు నేత్ర రోగమును శతృమూలమున భయము తరచు ప్రయాణములు సంతానముతో విరోధము వేళనతిక్రమించి భుజించుచుండుటయు నూతన వ్యాపారమునందు ఒడిదుడుకులు గృహమందు శుభకార్యాచరణము నూతన గృహ నిర్మాణము దానధర్మములు చేయుటయందాసక్తియు యజ్ఞయాగాది క్రతువులు జరుపుట బంధుమిత్రుల కలయిక స్థిరాస్తుల కొనుగోలు పుణ్యతీర్థ సందర్శనము తీర్థయాత్రలు సలుపుట రుణబాధలు తొలగును. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొనుట అవసరము. మనస్సునందు సంతోషము భోజన సౌఖ్యము విందులు వినోదములలో పాల్గొనుట శరీర బలము నూతన వస్తు ప్రాప్తియు సుగంధ లాభము ప్రజలలో మాట పలుకుబడితనము మంచి ఆలోచనలు పుత్ర మిత్ర కళత్రాదులతో సౌఖ్యము గౌరవమధికము నూతన వనులు తలపెట్టుట నూతన వ్యక్తుల పరిచయములు కులాచారములందు శ్రద్ధయు ధర్మకార్యములయందాసక్తియు ఉత్సాహము పరోపకార్యములు చేయుట హృదయానందము కలుగును. మధుర పదార్థ భక్షణము రాజకీయ వ్యవహారములు మాట్లాడుటయు ధన ధాన్య సమృద్ధియున్నను ఉత్సాహభంగము ప్రయాణమునకు ఆటంకములు దుష్ట సహవాసము శిరోవ్యాధియు వ్యాపారమునందు నష్టము చేయు వృత్తులయందు నష్టము మొదలగు మిశ్రమ ఫలితములుండును. కావున ఈ రాశివారు ప్రతినిత్యము శ్రీ సుదర్శన శతకము శ్రీ విష్ణు షోడశనామ స్తోత్రము పఠించిన శుభములు చేకూరును. ఈ రాశి వారికి ఆది సోమవారములు 1, 4, 10, 13, 19, 22 తేదీలు శుభయోగ ప్రదములు. మఖవారు వైడూర్యము పుబ్బవారు వజ్రము ఉత్తర వారు కెంపును ధరించిన శుభములు కలుగును.

కన్యారాశి (టో, పా, పి, పూ, ష, ణా, ఠ, పె, పో)



ఈ అక్షరములు కల ఈ రాశి వర్కి ఆదాయం 14, వ్యయం 2, పూజ్యం 6 అవమానము 6. ఈ రాశివారి స్త్రీ పురుష లక్షణములు :- ఈ రాశి వారి స్త్రీ పురుష గుణములు :- వాత్సల్యము, బంధుప్రేమ, అభిమానము, మనస్సు సౌకుమార్యము, గృహమునందు సౌఖ్యము, సున్నితమైన పనితనము చూపించుట, ఆరోగ్యమును గూర్చిన దిగులు హెచ్చుగా ఉండును. సత్యవాక్కు కలవారు, విమర్శనా బుద్ధి కలవారు. ధనకాంక్ష అధికము. ఆహారము, శయనము, గృహములు, వస్త్రములు, కేశాలంకారము తీర్చి దిద్దుకొనుటయందెక్కువ కాలము వినియోగింతురు. మంచి తెలివి తేటలు కలిగి ఉందురు. పొదుపు ఎక్కువ ఎంతో కష్ట పడితే కాని డబ్బురాదు. ఎవరిమీద ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించాలని ఆశిస్తారు. వీరికి అసభ్యకరమైన ప్రవర్తన, అసభ్యకర సంభాషణ నచ్చదు. ప్రతి చిన్న విషయానికి ఆందోళన పడటం వీరికి అలవాటు.

ఈ రాశి వారికి 2, 3లో గురువు 4లో శని, 11, 10లో రాహువు, 5, 4లో కేతువు సంచారము చేత చేయు వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవహారములయందు మిశ్రమ ఫలితములుండును. కుటుంబములో సుఖ సంతోషము నూతన వస్తువులు ఆభరణముల కొనుగోలు ఆర్థిక లావాదేవీలు విజయవంతమగుటయు ఆకస్మిక ధనలాభము గృహమందు శుభకార్యాచరణము నిలిచిపోయిన పనులు నెరవేరుటయు నూతన వ్యక్తుల కలయిక నూతన వ్యాపారములు ఆరంభించుట వ్యాపారములయందు అధిక లాభములు ఉద్యోగస్థులకు ప్రమోషన్లు ఇంక్రిమెంట్లు లభించుటయు రావల్సిన ధనం చేతికందుటయు సంపూర్ణ ఆరోగ్యము ప్రయత్న కార్యములు నెరవేరుటయు స్వంత వ్యాపారము బాగా కల్సివచ్చును. విదేశీ ప్రయాణములు స్థిరాస్తుల కొనుగోలు బంధుమిత్రుల కలయిక వస్త్ర ఫ్యాన్సీ కిరాణా వ్యవసాయ వ్యాపార రంగాల వారికి కాంట్రాక్టర్లకు ఫైనాన్స్ వారలకు ఆదాయ మధికంగా ఉండును. రాజకీయ రంగాల వారికి ప్రజలలో గౌరవము పెరుగును.

నమ్మిన వారి వలన మోసము ప్రతి విషయములో వ్యయ ప్రయాసలుండును. మానసిక ఆందోళన అధికము. భయమధికము ప్రయాణములయందు మెలకువ అవసరము. బంధుమిత్ర విరోధము నేత్రములకు పీడయు స్థాన చలన సూచనలు దేశ సంచారము శరీరమునకు పీడ నీచుల వలన కష్టనష్టములు వేళ ప్రకారము భుజించవలయును. దాయాదులతో విరోధము నానావిధ కష్టములు ప్రాప్తించుటయు భోజన సౌఖ్యము లేకపోవుటయు సదాకలహములు స్త్రీలకు సంబంధించిన వ్యవహారములలో చిక్కులు పుణ్య తీర్థ సందర్శనము తీర్థయాత్రా ఫలప్రాప్తియు యజ్ఞయాగాది క్రతువులలో పాల్గొనుట శతృ మూలమున భయము కోపమధికము నూతన వ్యక్తుల నమ్మరాదు జాయింటు వ్యాపారములు కల్సిరావు. ఆరోగ్య విషయములో జాగ్రత్త చాలా అవసరము కష్టించి పనిచేసే వారలకు విజయము కలుగును. సంఘమున గౌరవము కాపాడుకొనవలయును. మధ్యవర్తిత్వము పనికిరాదు. జాగ్రత్తగా మెలగవలయును. ప్రతిరోజు దశావతార స్తోత్రము, శ్రీరామరక్షా స్తోత్రము మరల సుందరకాండ పారాయణము జరిపిన శుభములు చేకూరును. ఈ రాశి వారికి బుధ, శుక్రవారములు 5, 14, 23 తేదీలు శుభయోగప్రదములు. ఉత్తర వారు కెంపును, హస్తవారు ముత్యమును, చిత్తవారు పగడమును ధరించి శుభఫలములు పొందగలరు.

తులారాశి (రా, రి, రు, రే, రో, తా, తీ, తు, తే)



ఈ అక్షరములు కల ఈ రాశి వార్కి ఆదాయం 11 వ్యయం 5 పూజ్యం 2 అవమానము 2. ఈ రాశి వారి స్త్రీ పురుష గుణములు :- తులాదండం లాగా వ్యవహరిస్తారు. సుకుమారమైన మనస్తత్వము సుఖజీవనము చక్కటి ప్రవర్తనయు చురుకుతనము ప్రశాంతమైన జీవితము ప్రశాంతమైన స్వభావము చక్కటి ప్రవర్తనము గౌరవము శుచి శుభ్రత అధికము. వినోద విలాసములు అధికంగా కష్టపడలేరు. అధిక సంచార ప్రియులు. క్రయ విక్రయములందు అభిరుచికలవారు బంధుప్రేమ అభిమానవంతులు ధనకాంక్ష అధికము అతి సూక్ష్మ గ్రాహికులు, గర్వమధికము, ఇతరుల కనుకూలముగా అభిప్రాయములను మలచుకుందురు. పొగడ్తలకు లొంగిపోవుదురు. తీవ్రమైన ఆపేక్ష కలవారగుదురు. నిజాయితీపరులు, అలంకార ప్రియులు, చిత్రమయిన లక్షణములు కల్గి ఉందురు.

ఈ రాశి వారికి 1, 2లో గురువు 3లో శని 10, 9లో రాహువు, 4, 3లో కేతువు సంచారము చేత చేయు వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవసాయ రంగముల వారికి జయము అనుకున్న పనులు నెరవేరుట నూతన వ్యాపారము ఆరంభించుట గృహమున వివాహాది శుభకార్యాచరణము, నూతన వ్యక్తుల పరిచయములు నూతన గృహ నిర్మాణము చేయుట ఉద్యోగస్తులకు ప్రమోషన్లు ఇంక్రిమెంట్లు లభించుట ప్రభుత్వము ద్వారా ఉన్న పనులు నెరవేరుటయు, నూతన వస్తు వాహనముల కొనుగోలు విదేశీ ప్రయాణములు బంధుమిత్ర సహాయ సహకారములు మంచి ఆరోగ్యము గోభూలాభములు నూతన వస్త్ర వస్తు ప్రాప్తియు ఆస్తి వ్యవహారములు పరిష్కరించుకొనుటయు కోర్టు వ్యవహారములయందు జయము సుగంధ లాభములు మనస్సునందు సంతోషము భోజన సౌఖ్యము శరీర బలము విద్యార్థులకు విద్యయందు మంచి గుర్తింపు కల్గి ఉత్తీర్ణత నొందుదురు.

బంధుమిత్ర సమాగమము శుభకార్యాలలో పాల్గొనుట తీర్థయాత్రా ఫలప్రాప్తి పుణ్యతీర్థ సందర్శనము క్రయ విక్రయముల వలన ధనలాభము, తరచు ప్రయాణములు మనస్సునందు ధైర్యము శాస్త్ర ప్రసంగము గొప్పవారితో పరిచయము దైవభక్తి సత్ప్రవర్తన అధికారము స్త్రీ సౌఖ్యము సంగీత సాహిత్యములకు సంబంధించిన విషయములలో పాల్గొనుట వినోదములు సద్గ్రంధ పఠనము విచిత్ర వస్తు ప్రాప్తియు పురాణ శ్రవణము మంచివారితో సహవాసము గురుభక్తి ధర్మకార్యాచరణము మధుర పదార్థ భక్షణము అన్ని రకాల వ్యాపారస్తులకు విశేష లాభములుండును. రాజదండనాది భయము గౌరవ హానియు చేయు వృత్తులందు చిక్కులును బుద్ధి చాంచల్యము ధననష్టము ఆపదలు అపకీర్తియు మనస్థాపము సహోదరులతో కలహము వివిధ రూపముల కష్టములు ప్రాప్తించుటయు పశునష్టము త్రిప్పుట శ్రమయధికము నమ్మిన వారి వలన మోసములు అనుకున్న పనులు చెడిపోవుట మధ్యవర్తిత్వము పనికిరాదు. జాగ్రత్తగా మెలగవలయును. ఈ రాశి వారు ప్రతి నిత్యము సౌలభ్య చూఢామణి స్తోత్రము పఠించిన శుభములు కలుగును. ఈ రాశి వారికి మంగళ, గురు, శుక్ర వారములు 3, 6, 9, 12, 15, 18, 20, 24, 30 తేదీలు యోగప్రదములు. చిత్తవారు పగడమును, స్వాతివారు గోమేధికమును విశాఖ వారు పుష్యరాగమును ధరించిన శుభములు కలుగును.

వృశ్చికరాశి (తో, నా, ని, ను, నే, నో, యా, యీ, యు)



ఈ అక్షరములుకల ఈరాశి వార్కిఆదాయం 2 వ్యయం 14 పూజ్యం 5 అవమానము 2. ఈ రాశి వారి స్త్రీ పురుష గుణములు : వీరి లక్షణము చిత్రమైనదిగా యుండును. చిన్నతనమున తీవ్ర, అనారోగ్యములుండును. నిశ్చితాభిప్రాయముతో నుందురు. రహస్యములను బయటకు చెప్పరు మాటలు వాడిగ కఠినముగా వుండును. మనసు మాత్రం అతి సున్నితమైనది. స్నేహితులకు ప్రాణము ఇచ్చుటకైనను వెనుకాడరు. శారీరక మానసిక కష్టాలను ఓర్పుతో సహించగలుగుతారు. త్యాగబుద్ధి, నిర్మోహమాటము తీవ్రముగా విమర్శించడం కక్ష సాధించడం, పరోపకారం చేయడం ధైర్యమెక్కువ ఆత్మ విశ్వాసం సహనం కల్గి ఉంటారు. డబ్బు దారాళంగా ఖర్చు పెడతారు. తీవ్రంగా విమర్శిస్తారు. ఎవరికి భయపడరు. అభిప్రాయ బేధములు వచ్చినను సర్దుకు పోగలుగుతారు. మానసికంగా ఎంతో గట్టివారు. స్థిరచిత్తులు ఏదైనా అభిప్రాయము అడిగితే నిర్మోహమాటంగా చెప్పేస్తారు. ధైర్యం చొరవ త్యాగము ఆత్మ విశ్వాసము కల్గి ఉంటారు. మానసిక శ్రమలను ఓర్పుతో భరింపగలరు.

